ఆశా వర్కర్ల నిర్బంధం అన్యాయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

ఛలో విజయవాడ ఆశా వర్కర్లు కార్యక్రమానికి వెళ్లేందుకు బుధవారం సాయంత్రం గూడూరు రైల్వే స్టేషన్ కు చేరుకొన్న వెంకటగిరి, సూళ్లూరుపేట కి చెందిన ఆశా వర్కర్లను బుధవారం సాయంత్రం గూడూరు పోలీసులు గుర్తించి అరెస్టు చేసి సమీపంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సమాచారం తెలుసుకున్న గూడూరు సి.పి.ఎం., సి.ఐ.టి.యు నాయకులు వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోరాటాలపై నిర్బంధం అన్యాయమని, మహిళలను అర్ధరాత్రి వేళ అరెస్టు చేసి కుటుంబాల్లో టెన్షన్ వాతావరణాన్ని సృష్టించరాదని సూచించారు.

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రాష్ట్రబడ్జెట్ 2024-25 ఓటాన్ బడ్జెట్ తీవ్ర నిరాశను కలిగించింది. జిల్లా ప్రగతికి కీలకరంగాలైన నీటిపారుదల, వ్యవసాయం, పారిశ్రామిక సేవల రంగాల పురోభివృద్ధికి అవసరమైన కేటాయింపుల్లో స్పష్టత కొరవడింది. రాయలసీమకు తలమానికంగా భూమిపూజ చేసిన కడప ఉక్కు పురోగతికి ఏమాత్రం నిధుల కేటాయింపు ఊసే లేదు. నవరత్నాలకు అంత కేటాయించాం, ఇంత కేటాయించాం అని భజన తప్ప, రానున్న ఏడాదికి ఏం చేస్తామనే స్పష్టత లేకపోవడం ఉసూరుమనిపించింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం రూ.2,86, 389 కోట్లతో 2024-25 ఓటాన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జిల్లాకు సంబంధించిన కేటాయింపులను పరిశీలిస్తే తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించింది. సాగునీటి రంగ కేటాయింపుల ప్రస్తావన సైతం చేయకపోవడం విస్మయాన్ని కలిగించింది. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో ముడిపడిన జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్, కెసికెనాల్ కేటాయిం పులు చేయకపోవడం ఆందోళన కలిగించింది. మూడు, నాలుగు నెలల స్వల్పకాలిక ఓటాన్ బడ్జెటే అయినప్పటికీ ప్రాధాన్య, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టు లకు కేటాయింపుల ప్రస్తావన లేకపోవడం గమనార్హం. గత బడ్జెట్‌లో జిఎన్ఎస్ఎస్‌కు రూ.855.35 కోట్లు, పిబిసికి రూ.106.59 కోట్లు, హెచ్ఎన్ఎస్‌కు రూ.122.69 కోట్లు, వెలిగల్లుకు రూ.1.5 కోట్లు, చెయ్యేరుకు రూ.20 లక్షలు కేటాయింపులు చేసిన సంగతి తెలిసిందే. 2023-24 బడ్జెట్‌లో రూ.1542.17 కోట్లు కేటాయించిన సంగతి తెలి సిందే. ఈయేడాది ఏమేరకు కేటాయించారనే విషయంపై స్పష్టత లేకుండా పోయింది. గత బడ్జెట్‌లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రూ.2,200 కోట్లు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో ఉక్కు పరిశ్రమ ప్రస్తావనే చేయలేదు. కొత్త రెవెన్యూ, పోలీసు డివిజన్లను కుప్పంలో ఏర్పాటు చేశారు. ఎపిలో 192 స్కిల్‌హబ్‌లు, 27 స్కిల్ కాలేజీల ఏర్పాటులో భాగంగా జిల్లాకు వచ్చే అవకాశం ఉంది. 53,126 మంది ఆరోగ్య సంరక్షణ సిబ్బందిని నియమించనున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి పాఠ్య ప్రణాళికతో పాటు, ప్రతి విద్యార్థికీ టోఫెల్ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

ఐదేళ్లలో ముందుకు సాగని ప్రాజెక్టులు

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు సైతం పెదవి విరుస్తున్నాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల కాలంలో చివరి బడ్జెట్‌లోనూ ప్రాజెక్టులకు ఆశించిన స్థాయిలో నిధులు లేవని మండిపడుతున్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేసిన దాఖలా లేదని, కరువు జిల్లాలో ప్రాజెక్టులకు కదలిక లేదన్నది వారి వాదన. రానున్న ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టత ఉండాలన్న డిమాండ్ ముందుకొస్తోంది.

రెవెన్యూ నిర్లక్ష్యానికి సాక్షిగా..
'జగనన్న' గుడారాలు..!

జగనన్న పట్టా ఇచ్చి స్థలం చూపకపోవడంతో గుడారాల్లో పేదల మకాం

- గుట్టలపైనే వేలాదిమంది నిరుపేదలు
- కోట్ల విలువైన ప్రభుత్వ భూమి 'సిద్దుల'పరం
- పేదల గూడు పట్టని ఉన్నతాధికారులు
- కబ్జాదారుల కొమ్ముగాస్తున్న రెవెన్యూ

ప్రజాశక్తి - తిరుపతి

పేదలు జానెడు ఇంటి స్థలం అడిగితే... మీకు ఇవ్వడానికి భూములు ఎక్కడ ఉన్నాయంటూ ఎదురు ప్రశ్నించడమే కాదు, వారి పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారు. దీర్ఘకాలంగా పోరాడుతుంటే అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్నారు. అయితే తమ కళ్ళముందే కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించుకుని 'పెద్దలు' చేస్తున్న రియల్ దందాలపై 'రేణిగుంట రెవెన్యూ' నోరు మెదపడం లేదు. పైగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు ఇచ్చి మరీ పుష్కలంగా తమ అండదండల్ని అందిస్తున్నారు. తిరుపతి- ప్రధాన రహదారికి ఆనుకుని దాదాపు 350 కోట్లు విలువ చేసే 125 ఎకరాల ప్రభుత్వ భూమిలో "ఇదంతా తమ పూర్వీకుల సొత్తు" అన్నట్లు దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఓ బడా బాబుకి రెవెన్యూ అధికారులు కొమ్ము కాయడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. అయితే అదే భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను ఎలా తొలగించాలి? అని కుయుక్తులు పన్నుతున్న అధికార యంత్రాంగానికి సిద్దుల రవి భూకబ్జా కానరాక పోవడంతో ఆంతర్యమేమిటన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కరకంబాడిలో రెవెన్యూ అధికారుల తీరు చూస్తుంటే ' పేదలకైతే నై... పెద్దలకైతే సై ' అన్నట్లు వ్యవహరిస్తున్నారంటూ వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

రూ 350 కోట్ల భూమిపై నోరు మెదపరేం?

రేణిగుంట ఎయిర్పోర్ట్ నుంచి కరకంబాడి ప్రధాన రహదారి గుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు, అటు ఎమ్మార్వో నుంచి ప్రిన్సిపల్ సెక్రెటరీ వరకు వీఐపీలు ఎవరొచ్చినా అదే రోడ్డు మీదుగానే తిరుపతికి వస్తున్నారు. అయితే ఆ రోడ్డును ఆనుకునే ఉన్న కరకంబాడి లెక్క దాఖలా సర్వేనెంబర్153/1లో 125 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ప్రస్తుతం ఆ భూమి విలువ 350 కోట్ల రూపాయల పైనే పలుకుతోంది. ఆ స్థలంను మూడేళ్లుగా సిద్దుల రవి దర్జాగా కబ్జా చేసి యదేచ్చగా నిర్మాణాలు చేపట్టారు. సిద్దుల కష్ణయ్య నగర్ గా నామకరణం చేసి రియల్ దందాను కొనసాగిస్తున్నారు. అయినా ఏ ఒక్క అధికారీ కబ్జాను అడ్డుకొని , స్థలాన్ని కాపాడేందుకు చొరవ చూపకపోవడం గమనార్హం.

సిద్దుల రవి పై చర్యలు తీసుకోవాలి: రాజశేఖర్, పేదల ఇళ్ల స్థలాల సాధన కమిటీ కార్యదర్శి, కరకంబాడి

కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిలో దర్జాగా పాగా వేసి రియల్ దందాను కొనసాగిస్తున్న సిద్దుల రవి పై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి. పేదలకైతే భూమి లేదంటూ బుకాయిస్తున్న అధికారులు సర్వేనెంబర్ 153 / 1 లోని భూమి అంతటినీ స్వాధీనం చేసుకొని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుంది.

పేదలకు పంపిణీ చేయాలి : సిపిఎం నేత కందారపు మురళి

రేణిగుంట మండలం కరకంబాడి ప్రాంతంలో వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. అధికార పార్టీ నాయకులు యధేచ్చగా అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిద్దుల రవి భూ కబ్జాలను అరికట్టాలి. గత పది రోజులుగా కరకంబాడి గుట్టలపై పడిగాపులు కాస్తూ, అధికారుల నిర్ణయంకై వేచి ఉన్న నిరు పేదలకు ఇంటి స్థలాలను చూపాలి.

Booth No : 244



ఎ, బి, సి, డి, చుక్క...ఓటెయ్యాలె 'అక్క'..!

- చంద్రగిరిలో సిత్ర..విసిత్రాల ఓటరు జాబితా
- మృతుల ఓట్లు వారి 'ఆత్మ'లు వేయాల్సిందే

ప్రజాశక్తి - రామచంద్రాపురం/ చంద్రగిరి

'ఓటరు పేరు 'సి' ఉంటే, భర్త పేరూ 'సి'నే.., ఓటరు పేరు 'చుక్క' ఉంటే, భర్త పేరు 'చుక్క', ఇంటి నంబర్ కూడా 'చుక్కే'..' ఇవి బూత్ నంబర్ 244 ఓటర్ జాబితా తీరు.

బూత్ నంబర్ 265లో ఒకే ఫొటో, అందరి ఇంటి నంబర్ 8-33నే.. అందరి భర్త పేరు కన్నయ్య లాల్.. మహిళల పేరు మాత్రం లేదు..'

ఇలాంటి సిత్ర విసిత్రాల ఓటరు జాబితా దొంగోట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న చంద్రగిరినియోజకవర్గం లోనిది.. తరచి చూస్తే ఇంకా ఎన్నో సిత్రాలు కనిపిస్తాయి.. ఇది ఎలక్ట్రోల్ రిటర్నింగ్ అధికారులు విడుదల చేసిన తుది జాబితా. బూత్ లెవల్లో బిఎల్ఒలు క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి తప్పుల తడకగా ఓట్ల నమోదు, తొలగింపులు చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దొంగోట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా రాష్ట్రంలోనే చంద్రగిరి పేరు మార్మోగుతోంది.

అంతేకాదు గ్రామం నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించలేదు. ఓ వ్యక్తి తన నివాసానికి సంబంధించిన పోలింగ్ బూత్‌లో ఓటు ఉంటే, పక్క పంచాయతీలోనూ అతను ఓటు హక్కు కలిగి ఉన్నారు. పెళ్లయి అత్తగారింటికి వెళ్లిన వారి ఓట్లు స్థానికంగా తొలగించలేదు. ఇంకా విచిత్రం ఏంటంటే మృతుల ఓట్లు సైతం జాబితాలో ఉండటం గమనార్హం. ఒకే వ్యక్తి ఫొటోతో రెండు మూడు పోలింగ్ బూత్‌లలో పది ఓట్లను బిఎల్ఒలు నమోదు చేశారు. కొన్నిచోట్ల ఎ, బి, సి, డి పేర్లతోనూ, చుక్కలతోనూ ఓటు హక్కు కల్పించారు. డోర్ నంబర్లు, లేకుండా, తండ్రి, భర్త పేర్లు లేకుండానే ఓట్లు ఉన్నాయి.

చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి నిశాంత్‌రెడ్డి ఓటర్ల తుది జాబితా ఎందుకు పరిశీలించకుండా జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్‌కు పంపారన్నది మిలియనీర్ల ప్రశ్న. తుది ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తే అధికారులు చేసిన లోపాలు కోకొల్లలుగా బయట పడనున్నాయి. ఈ కారణంగానే రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు కలిగిన నియోజకవర్గంగా చంద్రగిరి పేరు మార్మోగుతోంది. ఓట్ల నమోదు, తొలగింపులపై స్థానిక ఎంఎల్ఎ ఒత్తిళ్లు ఉన్నాయని ప్రతిపక్ష టిడిపి అభ్యర్థి పులివర్తి నాని ఆధారాలతో సహా బహిర్గతం చేశారు. దొంగోట్లపై పులివర్తి నాని పెద్దఎత్తున నిరాహారదీక్షకు దిగడం, పోటాపోటీ ధర్నాలు చేసుకున్న ఘటన అప్పట్లో చర్చనీయాంశమయ్యింది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తప్పుల తడకలతోనే ఓటర్ల జాబితా విడుదల చేశారన్న విమర్శలు మూట కట్టుకున్నారు. ఒత్తిళ్లకు తలొగ్గి దొంగోట్లతోనే తుది జాబితా ఇచ్చిన బిఎల్ఒలు, అధికారులను సస్పెండ్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఏదిఏమైనా రాష్ట్రంలోనే దొంగోట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా 'చంద్రగిరి' విమర్శలకు తావిచ్చింది.

ఏబిసిడి, చుక్కలకు ఓటు హక్కును కల్పించిన చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి



Booth No:265 BLO Name : N JAGADEESH Phone No 913
Booth No : 265 BLO Name : N JAGADEESH Phone No 91
Booth No : 262 BLO Name : B MEENA Phone No : 984882
Booth No : 267 BLO Name : K SRINIVASUL



ఒకే ఫోటోతో దొంగోట్లు నమోదు చేసిన బిఎల్వోలు

వేటూరి ప్రభాకరశాస్త్రికి నివాళి

ప్రజాశక్తి - క్యాంపస్

తొలి తెలుగు పదాన్ని అమరావతి స్థూప శాసనంలో గుర్తించిన శాసన శోధకుడు వేటూరి ప్రభాకరశాస్త్రి 137 వ జయంతిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థలో ఘనంగా నిర్వహించారు. వేటూరి ప్రభాకరశాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంచాలకులు డా. పి.సి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1940-1950మధ్య శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థలో వేటూరి వారు తెలుగు రీడర్ గా పనిచేస్తూ అన్నమయ్య వంశీకుల సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చారని, తొలితెలుగు కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క సుభద్రాకల్యాణాన్ని ప్రచురించారని, దళితుల దేవాలయ ప్రవేశానికి నడుము బిగించారని అన్నారు. యస్వీయూ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ ఓ ఆర్ ఐ ప్రారంభదశలో ఎన్నో తాళపత్రాలను, పురాతనమైన మ్యూజియం వస్తువులను సేకరించిన పురాతత్వవేత్త వేటూరి ప్రభాకరశాస్త్రని గుర్తు చేశారు. తిరుమల మ్యూజియం ఆరంభించడంలో వారి పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ సమావేశంలో

ప్రముఖ రచయిత మౌని, రాజశేఖర్, వెంకటేశన్ డా. విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వేటూరి మార్గాన్ని అనుసరించాలి : శ్వేత డైరెక్టర్

కవిగా, రచయితగా, తాళపత్ర పరిశోధకుడిగా తెలుగు సాహితీరంగంలో తనదైన ముద్ర వేసిన వేటూరి ప్రభాకరశాస్త్రి చూపిన మార్గాన్ని ఎస్వీ ఓరియంటల్ కళాశాల విద్యార్థులు తప్పక అనుసరించాలని, భవిష్యత్ తరాలకు అందించాలని శ్వేత డైరెక్టర్ భూమన సుబ్రమణ్యం రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి 136వ జయంతి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో గల ప్రభాకరశాస్త్రి కాంస్య విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు.

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

బోర్ల మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వేదం పంచాయతీలో ఏర్పడిన తాగునీటి సమస్య గురించి బుధవారం 'ప్రజాశక్తి' పత్రికలో 'వేదం లో తాగునీటి తంటా' అనే కథనం వచ్చింది. శ్రీకాళహస్తి మండలం ఎం.పీ.డీ.వో రఫీ పఠాన్ ఖాన్ వెంటనే స్పందించి మరమ్మతులకు గురైన మంచినీటి బోర్లను మరమత్తులు చేయించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. తాగునీటి సమస్య తీరటంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాధాన్యతా రంగాలకు రుణాలివ్వాలి :కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలో వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు మంజూరులో పురోగతి సాధించాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీషా బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో ఎల్డీఎం సుభాష్ ఆర్బీఐ ఎల్డీఓ పూర్ణిమ, వివిధ బ్యాంకు అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ... 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలతో పాటు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు బ్యాంకర్లందరూ సహకరించి సమిష్టిగా రుణాలను మంజూరు చేసి వారి ఆర్థికాభివద్ధికి కషి చేయాలన్నారు. పి.ఎం.ఈ.జి.పి రుణాలు అందజేయడంలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్నామని అభినందించారు. అనంతరం 2024-25 బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శేష గిరి రావు, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ దా. శ్రీనివాసులు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జయకుమార్, నాబార్డ్ డి.డి.ఎం సునీల్, పథక సంచాలకులు డిఆర్డిఏ జ్యోతి, మెప్మా రాధమ్మ, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి సతీష్, జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి గీతా రాణి పాల్గొన్నారు.

ఆంధ్ర భూ చట్టాన్ని రద్దు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన భూ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని టిడిపి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో ఎ పి లాండ్ టైటిల్ ఆక్ట్ కు వ్యతిరేకంగా 31 వ రోజుకి చేరుకున్న దీక్షలకు సంఘీభావం తెలిపారు. సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూచట్టాన్ని రద్దు చేసి పేదలకు న్యాయంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, సీనియర్ న్యాయవాది కంచి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపీచంద్ , ప్రధాన కార్యదర్శి మురళి తదితరులు పూలమాలలు వేసి ప్రారంభించారు.

అల్లం...వెల్లుల్లి!

మసాలా గరంగరం
ధరలు పెంచేసిన హోటళ్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మొన్న టమోటాలు.. నిన్న ఉల్లిపాయులు.. నేడు వెల్లుల్లి వంతొచ్చింది. ధరల్లో టమాటాలు, ఉల్లిపాయాలకు తానేమీ తీసిపోనంటూ కొండెక్కి కూర్చుంది. అది కూడా దిగిరాలేనంత ఎత్తుకుపోయి స్థిరపడింది. మరీ దానంత కాకున్నా వెల్లుల్లి మిత్రుడు అల్లం ఓ మాదిరిగా ధర పెరిగి సామాన్యులకు చుక్కలు చూపెడుతోంది. మొదలే మన జనాలు అధిక శాతం నాన్‌వెజ్ ప్రియులు. ముక్కలేందే ముద్ద దిగని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో అల్లం..వెల్లుల్లి ధరలు కొండెక్కి కూర్చోవడంతో కూరల్లో అవి కానరాని పరిస్థితి నెలకొంటోంది.

- రూ.500కు చేరువలో ఎల్లిగడ్డ

సరిగ్గా ఐదు నెలల కిందట మార్కెట్లో కిలో వెల్లుల్లి ధర కేవలం రూ.250 మాత్రమే. అంతకుముందు కిలో 100 పలికిన రోజులూ లేకపోలేదు. కట్ చేస్తే ఇప్పుడు దాని ధర రూ.400కు చేరుకుంది. మరో నెల రోజుల్లో రూ.500కు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేని పరిస్థితి. హోల్‌సేల్ మార్కెట్లో రూ.300 నుంచి రూ.400కు విక్రయిస్తున్నారు. గడ్డ బాగుంటే వ్యాపారులు రూ.400కు మించి ధర చెబుతుండటం గమనార్హం. వంటల్లో నిత్యం వాడే ఉల్లి, వెల్లుల్లి ధరలు పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందేమోననే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. వర్షాలకు వెల్లుల్లి పంట నీట మునగడం, మార్కెట్లో నిల్వలు తగ్గుతుండడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట మార్కెట్‌కు చేరడానికి బాగా ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఉల్లి, వెల్లుల్లి ఎక్కువగా పండించే మహారాష్ట్రలోని నాసిక్, పూణే ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. దీంతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉల్లి, వెల్లుల్లి దిగుబడి భారీగా పడిపోయింది. దీంతో వ్యాపారులు ప్రస్తుతం గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ల నుంచి వెల్లుల్లి దిగుమతి చేసుకుంటున్నామని చెబుతున్నారు. మరో మూడు, నాలుగు నెలల దాకా ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు పెరిగినా ఆశ్చర్యం లేదంటున్న పరిస్థితి. అల్లం అధికంగా ఎగుమతి చేసే కేరళ రాష్ట్రంలో కూడా తుపాన్‌ల కారణంగా ఆ పంట దెబ్బతింది. ఎగమతులు కూడా తగ్గిపోయాయి. దీంతో అల్లం వెల్లుల్లి ధర కూడా రెండు రెట్లు పెరిగింది. మూడు నెలల కిందట కిలో రూ.70 గా ఉన్న అల్లం ప్రస్తుతం రూ.140కు చేరడం గమనార్హం.

- ధరలు పెంచేసిన హోటళ్లు

ప్రస్తుతం కిలో వెల్లుల్లి ధర చికెన్ కంటే రెండింతలు ఉంది. నిత్యావసర సరకుల నిమిత్తం దుకాణానికి వెళ్లిన సామాన్యులు ఆకాశాన్నంటిన వెల్లుల్లిని చూసి కొనేందుకు జంకుతున్నారు. ఇది వరకు కిలో చొప్పున కొనుగోలు చేసిన గహిణులు ఇప్పుడు పావు కిలో లేదంటే విడిగా రూ.20 లేదా రూ.30కి తెచ్చుకుని వాడుకుంటున్నారు. హోటళ్లలో అయితే ఏకంగా ధరలు పెంచేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సాధారణ హోటళ్లలో ప్లేటు భోజనం రూ.60 నుంచి రూ.70కే దొరికేది. అది కాస్త ఇప్పుడు రూ.80 నుంచి రూ.90కి చేరింది. నాన్ వెజ్ ధరలు కూడా బాగా పెరిగిపోయాయి. రూ.100కు లభించే బిర్యానీ రూ.160 నుంచి రూ.180కు చేరుకుంది. రెస్టారెంట్లలో అయితే ఇక చెప్పాల్సిన పనిలేదు. బిర్యానీ ధర ఏకంగా రూ.250కు చేరుకుంది. దీంతో హోటల్ భోజనం చేయాలనుకునే సామాన్యులు ఆ ఆలోచన మానుకునే పరిస్థితి ఏర్పడింది.

టమోటాతోనే సరి : ఉషా, గృహిణి

తెల్ల గడ్డలు, అల్లం గడ్డలు కొనలేకున్నాం. మసాలా కోసం ఎక్కువశాతం టమోటాలు, తక్కువగా అల్లం వాడుతున్నాం. తెల్లగడ్డలను మరిచిపోయి రెండు నెలలు కావస్తోంది. మార్కెట్ వైపు చూడాలంటేనే భయం వేస్తోంది. తెల్లగడ్డలే కాదు కూరగాయలు కొందామన్నా భయం వేస్తోంది. ఉప్పులు, పప్పులు, సోపులు, షాంపులు, కూరగాయలు ధరలు గతం కంటే బాగా పెరిగిపోయాయి. మా ఆదాయం మాత్రం ఇంకా అక్కడే ఉంది. మేమొస్తే అన్నీ తగ్గించేస్తామన్న పాలకులు ఏం చేస్తున్నారో మరి. ప్రభుత్వం స్పందించి ధరలను అందుబాటులోకి తేవాలి.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఓజిలి : ఎన్నికల నిర్వహణపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని బుధవారం పరిశీలించారు. కేంద్రాల్లో సౌకర్యాలు, ఓటర్లు, ఎన్నికల అధికారులకు అవసరమైన మౌలిక వసతులను ఆరా తీశారు. విద్యుత్తు , మంచినీటి సౌకర్యాలకు ఆటంకం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతుల ఓటర్లు కేంద్రాల్లోకి వచ్చేందుకు అనుకూలంగా ఉండాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సూళ్లూరుపేట ఆర్డీఓ వెంట తహశీల్దారు జి నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దారు పవన్ కుమార్, ఎంఈఓ టు చంద్రశేఖర్ , ఎస్.ఐ.పి రవిబాబు ఉన్నారు.

బాలాయపల్లి తహశీల్దారుగా పుల్లారావు

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఎన్నికలు నేపథంలో ఇన్ ఛార్జి తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న పి శ్రీనివాసులు తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. వారి స్థానంలో నరసరావుపేట నుంచి వచ్చిన కె పుల్లా రావు బుధవారం బాలాయపల్లి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై శ్రద్ధ చూపుతానన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దారు, అర్ఐ పూర్ణ, విఅర్ఓలు శ్రీనివాసులు రెడ్డి, కృష్ణయ్య, రాజేంద్ర,పెంచలయ్య, సచివాలయం సర్వేయర్లు ఎమ్ పెంచలరాజా, ఎమ్ అశోక్, టి.రాజశేఖర్ దుశ్శాలువా కప్పి పూ బొకేతో అభినందనలు తెలిపారు.

తహశీల్దారుకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి -నాగలాపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాగలాపురం తహశీల్దారు ప్రసన్నకుమార్ తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. బదిలీ అయిన తహశీల్దారును బుధవారం ఎంపీడీవో పిఎంకె బాబు, వీఆర్వో నాగభూషణం, సర్పంచ్ చిన్నదురై సుధా, ఎంపీపీ సింధు శ్యామ్ , వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి, పల్లికొండేస్వామి బోర్డు మెంబర్ ఎస్ఎం సురేష్, ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో ఆయన పరిష్కరించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, నాయకులు దేశప్పన్, దానివేలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎన్అర్ఐ సుజనేష్ ప్రోత్సాహంతో పేటేటి శ్రీనివాసులు, పేటి ప్రకాష్‌ల ఆధ్వర్యంలో టిడిపిలో నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సమక్షంలో 300 మంది చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్ కుమార్ శివకుమార్ , ఇజ్రాయిల్ కుమార్ , నరసింహులు , శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాధ్యతగా నిర్వహించాలి: ఎంపిడివో

ప్రజాశక్తి - బాలాయపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది నులి పురుగుల దినోత్సవంను బాధ్యతగా నిర్వహించాలని ఎంపిడిఓ ఎ అరుణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నులిపురుగుల దినోత్సవంపై వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేది జరుగుతున్న జాతీయ నులిపురుగుల దినోత్సవంను విజయవంతం చేయాలన్నారు. వైద్య సిబ్బంది ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఆశ వర్కర్లు సంబంధిత పాఠశాలల వద్ద నులిపురుగులు మాత్రలు వేయించాలన్నారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్ వస్తే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి తెలపాలన్నారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత్సవం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల టిడిపి అధ్యక్షునికి మాతృవియోగం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల టిడిపి అధ్యక్షులు వేమసాని శ్రీనివాసు నాయుడు మాతృవియోగానికి లభించింది. ఆయన తల్లి వేమసాని కృష్ణవేణమ్మ(70) మంగళవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరస వెంకటరత్నం, మాజీ ఎంపీ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి తిరుపతి పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ వేనాటి. సతీష్ రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ మాజీ ఛైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ట్రినిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ సందీప్, పలు మండలాల పార్టీ కన్వీనర్లు ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.

'అర్చకులు ఆరోగ్య నియమాలపై అవగాహన పెంచుకోవాలి'

ప్రజాశక్తి - క్యాంపస్ : అర్చకులు ఆరోగ్య నియమాలపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పి.మురళీకృష్ణ కోరారు. టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పునశ్చరణ తరగతులు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ పి.మురళీకృష్ణ "మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే అంశంపై మాట్లాడుతూ వైద్యశాస్త్రంలో వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలన్నారు. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. అర్చకులు చేసే అనుష్టాన ప్రక్రియ ప్రాణాయామంలో ఒక భాగమేనన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి -కోట : మండల పరిధిలోని కోట బాలికల హైస్కూల్, తిమ్మనాయుడుపాలెం, వెంకన్నపాలెం,తిన్నెలపూడి, లక్ష్మక్క కండ్రిగ, తదితర గ్రామాల్లోని పోలింగ్ బూత్ లను కోట తహశీల్దారు డి.నాగరాజరావు బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై స్థానిక ఉపాధ్యాయులను ఆరా తీశారు. తహశీల్దారు బి నాగరాజు మాట్లాడుతూ రామన్న ఎన్నికలకు పోలింగ్ బూత్‌లు సక్రమంగా ఉన్నాయా? లేదా అని పరిశీలిస్తున్నామన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో సౌకర్యవంతమైన వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మల్లికార్జునరావు, ఆర్ ఐ ప్రశాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బందికి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ ప్రజలకు చేరువవుతూ ఎప్పటికప్పుడు తమవంతు ప్రయత్నం చేస్తోందని గూడూరు పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వికె కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరిన బ్రాంచి పోస్ట్ మాస్టర్ లు అందరికీ శిక్షణ తరగతులు గూడూరు పట్టణం నందలి పోస్టల్ కాలనీ ఉప తపాలా కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాలవ్యానగర్ సబ్ పోస్ట్ మాస్టర్ కె.సాల్మన్, ఎల్. సురేశ్ పాల్గొన్నారు.

లెప్రసిపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని పుత్తేరి గ్రామపంచాయతీలోని తెలిపారు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో డిప్యూటీ న్యూక్లియర్ టీం డాక్టర్ రాజా, డీఎంఎచ్ఓ జోతు బుధవారం కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించారు. పరీక్షలు నిర్వహించిన వెంటనే కుష్టు నిర్ధారణ అయితే తగిన మందులను ఆరు నెలల మందులు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. శరీర భాగంలో ఎక్కడైనా మచ్చలు ఉంటే, ఈ మచ్చలు స్పర్శ, నస, నొప్పి, లాంటివి ఉండవని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని పంచాయతీలోని ప్రజలకు తెలిపారు.

టీటీడీ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలి : జెఈవో

ప్రజాశక్తి - క్యాంపస్ : టీటీడీ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జెఈవో సదా భార్గవి కోరారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 31వ వార్షికోత్సవం ప్రిన్సిపాల్ డా. సి.భువనేశ్వరి అధ్యక్షతన బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఈవో సదా భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల సౌకర్యాలు నిర్మించిన కళాశాల ... ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జెఈవో, విశిష్ట అతిథి, టీటీడీ న్యాయాధికారి వై.వీరాజు, గౌరవ అతిథి టీటీడీ డీఈవో డా. ఎం.భాస్కర్ రెడ్డి, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ డా.మీనా కుమారి, హాస్టల్ వార్డెన్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

పులివర్తి వినీల్ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి రామచంద్రాపురం: నవ్యాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం టిడిపికి పట్టం కట్టాలని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ యువనేత పులివర్తి వినీల్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని కొత్త కండ్రిగ, పంచాయతీలోని క్రిష్ణగిరి కాలనీ, అని చెరువు, తతితోపు కండ్రిగ, యుగ్గు రెడ్డి కండ్రిగ గ్రామాలలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి వినీల్ కి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు గజ పూలమాలతో ఘనస్వాగతం పలికారు. టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి అందజేసి టిడిపి చేపట్టబోయే సంక్షేమ పథకాలను వినీల్ ప్రజలకు వివరించారు. గ్రామాలలో మహిళలు కర్పూర హారతులతో వినీల్ కి ఇంటింటా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కోరా హరిప్రసాద్, సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, రాజామాణిక్యం, వీర రాఘవులు, సుబ్రహ్మణ్యం నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పుత్తూరు తహశీల్దారుగా శ్రీనివాస్ గౌడ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు తహశీల్దార్ గా మాధవి బుధవారం మండల తహశీల్దారుగా బాధ్యతలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజల సమస్యలు ఏదైనా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన కొద్ది నిమిషాల ప్రమేయ మళ్లీ సిసిఎల్ కు బదిలీ అయినట్లు తాజా ఉత్తర్వులు అందుకొని వెళ్లారు. మండల రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ లక్ష్మీషా

ప్రజాశక్తి - చిల్లకూరు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, బోధన, రుచికరమైన పోషకాహార మధ్యాహ్న భోజనం ఏర్పాటు, పలు విద్యా కార్యక్రమాల అమలుతో ప్రైవేటుకు ధీటుగా ఉన్నాయనీ, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తిరుపతికలెక్టర్ డా.జి. లక్ష్మీషా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ చిల్లకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత ప్రధానోపాధ్యాయులు జాన్ పీటర్‌ను అడిగి విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, ఆట స్థలం, మరుగుదొడ్లు నీటి సరఫరా ఉన్నాయా అని పలు వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులకు మంచి బోధన ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ మహిళలతో మాట్లాడుతూ ప్రేమతో పిల్లలకు భోజనం అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూమ్ ను, అందులో విద్యాబోధన అంశాలు పరిశీలించారు. బై జూస్ ట్యాబ్ వినియోగంపై విద్యార్థులను అడిగి ఉపయోగకరంగా ఉందా అని అడగగా పిల్లలు సబ్జెక్టుపై పాఠశాల సమయం తర్వాత ఏమైనా అనుమానాలు ఉన్నా కూడా తాము ట్యాబ్ లో ముందుగా లోడ్ అయిన సబ్జెక్ట్ ద్వారా నివత్తి చేసుకోగలుగు తున్నామని, చాలా ఉపయోగంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్, డిఈఓ శేఖర్, డిఎంహెచ్ఓ శ్రీహరి, డిప్యూటీ డిఈఓ శివ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల పిలుపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈ నెల16న నిర్వహించనున్న పారిశ్రామిక వాడల , గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో సన్నాహక (రౌండ్ టేబుల్) సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ , రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు, ఏఐటీయూసీ జిల్లా. అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మాధవ నాయుడు మాట్లాడుతూ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్తు ప్రజలు సన్నద్ధం చేసేందుకు ఈ నెల 16వ తేదీ దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక, రైతు, ప్రజా సంఘాలు పిలుపు నిచ్చాయని, అందులో భాగంగా పుత్తూరులో సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ఎందుకు నిర్వహిస్తున్నామో ప్రజలకు వివరించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఇందు కోసం అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు, నిర్వహించాలని కార్మిక, రైతాంగ ప్రజాసంఘాల నాయకులను సన్నద్ధం చేయాలని, విస్తృత ప్రచారం చేపట్టాలని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రమేష్, ధనమ్మ ,గోపి , చెంగయ్య మేస్త్రి, శరవణ మేస్త్రి, సెల్వ రాజు ఆచారి, రవికుమార్, రాజేష్, ఎం రవి, చిరంజీవి, రమేష్, మని ,మారెమ్మ, సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం, విజయ్, టిఎన్‌టియుసి నాయకులు కన్నన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షాల నాయకులు

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు: స్థానిక నెల్లుట్లవారిపల్లి పంచాయతీ గుట్లకాడ నగరి రైతుల పంట పొలాలపై మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు విధ్వంసం సృష్టించాయి. రైతులు నరసింహారెడ్డి, మణి రెడ్డి, సురేందర్ రెడ్డి, మధుసూన్ రెడ్డి , అప్ప స్వామి రెడ్డి ,నారాయణ రెడ్డి , ప్రభాకర రెడ్డి,హరి హరినాధ రెడ్డి ,బెంగల్‌రెడ్డి, సునీత ,గోపాల్ రెడ్డి లకు చెందిన వరి, మామిడి పంటలకు నష్టం కలిగించాయి. ప్రభు త్వం ఆదుకోవాలని నష్టపో యిన రైతులు కోరుతున్నారు.

వరి పైరును ధ్వంసం చేసిన ఏనుగులు

మహిళా వర్సిటీకి రూ.25 లక్షల గ్రాంట్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐకి రెండవ దఫా రూ.25 లక్షల గ్రాంట్‌ను విడుదల చేసింది. డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ న్యూఢిల్లీ, భారతదేశంలోని మహిళా విశ్వవిద్యాలయాలలో మాత్రమే క్యూరీ ఏఐ కేంద్రం ఏర్పాటుకు అనుమతించింది. అందులో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒకటి కావడం గర్వకారణం. డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ విడుదల చేసిన 25 లక్షల గ్రాంట్లు క్యూరీ ఏ ఐ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతిని, డాక్టర్ పి భార్గవి మంగళవారం యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ డి భారతి, రిజిస్ట్రారు ప్రొఫెసర్ ఎన్ రజని లకు గ్రాంటు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ గ్రాంట్ కింద నిర్వహించబడే ఈవెంట్‌లు ఫ్యాకల్టీ ప్రాజెక్టులు, స్టూడెంట్స్ ఇంటర్న్‌షిప్‌లు, ఆగ్మెంటెడ్ రియాలిటీపై ఎఫ్‌డిపిలు, నేషనల్ కాన్ఫరెన్స్, విద్యార్థుల కోసం ఆగ్మెంటెడ్ రియాలిటీపై 3 నెలల సర్టిఫికెట్ కోర్సును విని యోగి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటు ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యూరీ ఏఐ

'రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు స్థానం కల్పించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంలో రాజకీయ పార్టీలు దశాబ్దాలుగా వైఫల్యం చెందుతున్నాయని, రిజర్వేషన్ ఉన్న అసెంబ్లీ స్థానాల్లో మాదిగలకు సమ ప్రతిపాదికన సీట్ల కేటాయింపులు జరపాలని మాదిగ మహాజన సంఘం నాయకులు సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకు పైగా మాదిగ జనాభా ఉన్నారని, రాయలసీమ ప్రాంతంలో 14 లక్షలకు పైగా మాదిగలు ఉన్నారన్నారు. అయితే ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు సమ ప్రతిపాదికన సీట్లు కేటాయింపు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీ తమ డిమాండ్ల ప్రకారం సీట్లు కేటాయిస్తుందో ఆ రాజకీయ పార్టీకి పూర్తి మద్దతుగా ఎన్నికల్లో సహకరిస్తామన్నారు. సీట్ల కేటాయింపు ఇవ్వని రాజకీయ పార్టీ తమ గ్రామాలకు కూడా రావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక నాయకులు సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపి, రాజేంద్ర, చిరంజీవి, కృష్ణ, మునిరాజా, అర్జునయ్య పాల్గొన్నారు.

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని వివేకానంద రోడ్డు , ముత్యాల పేట ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో విరివిగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ నిత్యం సామాన్య ప్రజల బాగు కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థంగా పాటుపడుగు తోందని పేర్కొన్నారు. ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆనాడు వేసిన బాటలో ముందుకు సాగుతూ సమాజంలో పేదరికం పోయి, కష్టజీవి సుఖ శాంతులతో జీవించాలని, రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగేందుకు అనునిత్యం కృషి చేస్తోందన్నారు. ఇది ప్రజల పార్టీ అని ఈ పార్టీని నడిపిం చాల్సింది.. ఆదరిం చాల్సింది సామాన్య ప్రజలే అని పిలుపునిచ్చారు. అందుకే సిపిఎం విరాళాల కోసం మీ ముందుకు వస్తోంది. మన కష్టాల్లో పాలు పంచుకునే పార్టీకి మన కష్టార్జితంలో ఒక చిన్న మొత్తాన్ని విరాళంగా ఇస్తే అదే కొండంత శక్తిగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి, పార్టీలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు బివిరమణయ్య సురేష్ , చంద్రయ్య, మంజి మణీ పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

జగన్ పాలనపై రమణ స్పందించాలి: మధుబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): హరిరామ జోగయ్య ఈ వయసులోనూ కాపుల ఐక్యత కోసం పాటుపడుతున్నారని, అలాంటి వ్యక్తిని టీటీడీ మాజీ బోర్డు సభ్యులు ఓవి రమణ తనకిష్టం వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని, ఆయన జగన్ పాలనపై స్పందించి ఉంటే బాగుండేదని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తెన మధుబాబు అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులను ఐక్యంగా చేస్తూ జనసేన, టిడిపి కలిసి రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. జనసేనకి కాపు సంక్షేమ సేన అనుబంధంగా క్షేత్ర స్థాయిలో కాపుల ఐక్యతకు, జనసేన గెలుపునకు పనిచేస్తుందన్నారు. ఓవి రమణ బోర్డు సభ్యుడుగా ఉండి పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలు కలిగి వున్నా తిరుపతికి ఏమి చేశారో చెప్పాలని డిమాండు చేశారు. కురువృద్ధుడిగా హరిరామ జోగయ్య కాపులకు లబ్ధి చేకూరాలని పొత్తులో భాగంగా కాపుల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు జరగాలని కోరి లేఖ రాయడం ఎలా తప్పు అవుతుందో రమణ చెప్పాలన్నారు. కాపులంతా ఐక్యంగా కదులుతున్న ఈ సమయంలో ఓవి రమణ ఇలాంటి ప్రకటనలు చేస్తూ విమర్శలకు దిగడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన తిరుపతి అధ్యక్షులు హిమవంత్, తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజమోహన్, సురేష్ రాయల్, పవన్, రత్నం పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉందాం: తహశీల్దారు

ప్రజాశక్తి -బాలాయపల్లి: రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కె పుల్లారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్వోలు, సచివాలయం సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో భూ సమస్యలు ఉంటే సచివాలయం సర్వేర్లు వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలన్నారు. ఏ సమస్య వున్నా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. వీఆర్వోలు పనితీరుపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత డిప్యూటీ తహశీల్దారుపై ఉందన్నారు. 'ఏఏ గ్రామానికి ఏఏ పనులపై ఎవరెవరు వెళుతున్నారు?' వెంటనే మినిట్ బుక్ లో రాసి వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ పూర్ణ, విఆర్ఓలు జై శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలోని జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ అంబూరు సుబ్రహ్మణ్యం బుధవారం అందించారు. పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు కోరిన వెంటనే క్రీడా సామగ్రిని అందించిన వరదయ్య పాలెం మండలం అంబూరుకి చెందిన డాక్టర్ అంబురు సుబ్రహ్మణ్యం ను. పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడా సామగ్రిని అందిస్తున్న దృశ్యం

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగనన్నదే

ప్రజాశక్తి - క్యాంపస్ : నిరుపేద కుటుంబాలకు, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. చంద్రగిరి మండలం ఎ రంగంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'ను నిర్వహించారు. ప్రతి గడపలో హర్షిత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రతి గడపలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామంలో కులం, మతం ప్రాంతం పార్టీ అన్న తేడా లేకుండా చెవిరెడ్డి అందించిన సాయం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రామచంద్రాపురం: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని సొరకాయల పాళ్యం, నెనూరు, నడవలూరు, కట్టకింద వెంకటాపురం, సి రామాపురం గ్రామ పంచాయతీలలో వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

- ఇంటింటి ప్రచారంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



మాట్లాడుతున్న తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ఈ సందర్భంగా ఆయన స్థానిక వైసీపీ నాయకులు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం రైతు భరోసా, ఆరోగ్య కేంద్రం, మినరల్ వాటర్ ప్లాంట్, సచివాలయ భవనాలను ప్రారంభించారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాణి, నాయకులు టీ గిరిధర్ రెడ్డి, ప్రశాంత్, జ్యోతి, ముని మోహన్ రెడ్డి, టి సిద్ధముని రెడ్డి, భాస్కర్ రెడ్డి, గంగరామిరెడ్డి, కే వేణునాథరెడ్డి, వి భాను కుమార్ రెడ్డి, కే చంద్రశేఖర్ రెడ్డి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని కారు దగ్ధం

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : వెంకటగిరి నుండి గూడూరు వైపు వస్తున్న కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో షార్ట్ సర్క్యూట్ తో కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడులో బుధవారం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి అందులో ఉన్న నలుగురు వ్యక్తులను హుటాహుటిన కారు అద్దాలు పగలగొట్టి బయటికి తీశారు. వారిని సురక్షితంగా అపద నుండి రక్షించారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కారులో ఉన్న వ్యక్తులు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారిగా హిందీలో మాట్లాడుతున్నట్టు తెలిసింది. గూడూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ముద్దుకృష్ణమ వర్ధంతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మాజీ మంత్రి గాలి ముద్దు కృష్ణ నాయుడు 6వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెంకట్రామాపురంలో ముద్దుకృష్ణమ ఘాట్‌ను పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ముద్దు కృష్ణమ నాయుడు చిత్రపటానికి నగరి టిడిపి సమన్వయకర్త గాలి భాను ప్రకాష్, ఎన్ చిన్నబాబు, తో పాటూ గాలి జగదీష్ వేర్వేరుగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, జనార్ధన్ చౌదరి, కె నరసింహారెడ్డి, కె మధుసూదన్ రెడ్డి, జయచంద్ర నాయుడు, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, ఎస్ నాధముని యాదవ్, సి రవికుమార్, రామిరెడ్డి, పలువురు ఘన నివాళు లర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు

పుత్తూరు టౌన్ : ప్రజా నాయకులు మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు ఆరవ వర్ధంతి పురస్కరించుకొని. పుత్తూరు పట్టణంలోని స్థానిక కార్వేటి నగరం రోడ్డులో టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్. ముద్దన్న చిత్రపటానికి. శ్రద్ధాంజలి ఘటించారు. గాలి భాను ప్రకాష్ చేతులు మీదుగా. పుష్పాలతో శ్రద్ధాంజలి నటించారు. ఈ సందర్భంగా ముద్దుకృష్ణమ నాయుడి సేవలను కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, చిత్తూరు పార్లమెంటరీ టిఎన్‌టిసి అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, చిత్తూరు పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు చినబాబు, చిత్తూరు పార్లమెంటరీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చెంచయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్. బిసిఆర్ యుగంధర్, ఎస్ మోహన్ రాజు, సుబ్రహ్మణ్యం. వేలు, రవి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. .

తాగునీటి మోటారుకు మరమ్మతులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కొత్తపాలెం గ్రామ పంచాయతీలో మూడు రోజుల క్రితం తాగునీటి బోరు మోటారు స్టాటరు కాలిపోయింది. గ్రామ ప్రజలు తాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి ఇబ్బందిని పరిశీలించిన గ్రామ సర్పంచి సుబ్బరత్నమ్మ , హరిప్రసాద్ చొరవ తీసుకుని తన సొంత వ్యయంతో కాలిపోయిన మోటారు స్టార్టర్లను రిపేరు చేయించారు. దీంతో గ్రామ ప్రజల తాగునీటి సరఫరా సమస్య పరిష్కారమైంది. తమకు మేలు చేసిన పంచాయతీ సర్పంచి సుబ్బ రత్నమ్మకు గ్రామ పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

తాగునీటి బోరు మోటారుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తహశీల్దారు కరుణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు తహశీల్దారుగా జి. కరుణ్ కుమార్ బుధవారం గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా నుండి ఎన్నికల బదిలీల్లో బాగంగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు లో రెవెన్యూ సమస్యల పై దృష్టిసారిస్తామన్నారు.

భరత్ రెడ్డి చొరవతో రోడ్డు సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కంచనపల్లె వద్ద రోడ్డుకు మరమ్మతులు చేశారు. మిచౌంగ్ తుపాను కారణంగా కంచనపల్లెకు వెళ్లే రోడ్డు బాగా దెబ్బతింది. ఈ విషయం స్థానికులు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఈ సమస్యను వైసీపీ మండల సీనియర్ నేత ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీడీవో రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు ఎక్కువగా కోత కోయడం వలన వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని ఈ కోతలకు మట్టి తోలి మరమ్మతులు చేయించాలని వారికి విజ్ఞప్తి చేశారు. కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు వాసుదేవనాయుడు, ఎంపీడీవో రవికుమార్ వెంటనే స్పందించి కంచనపల్లె రోడ్డుకు మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు కంచనపల్లె రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఇందుకు కలవగుంట భరత్ రెడ్డి అధికారులకు, వైసీపీ నేత వాసుదేవనాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. రోడ్డు మరమ్మతుకు కృషి చేసిన కలవగుంట భరత్ రెడ్డిని కంచనపల్లె వాసులు అభినందించారు. కాగా చిట్టత్తూరు, కొత్తకండ్రిగ వద్ద కూడా రోడ్డుకు మరమ్మతులు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నులిపురుగుల నివారణపై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్ : చిత్తూరు జిల్లా వెంకటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నులిపురుగులపై అవగాహన మండల పరిషత్ అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. యువతకు ఈ నులిపురుగులపై అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,బాబయ్య, సిడిపిఓ శంషాబాద్ బేగం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించుకుందాం: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అని మరో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం రేణిగుంట గణేష్ నగర్ లో మృతి చెందిన గాంధీ కుటుంబానికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం సిపాయి భరోసాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రజా సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు ప్రభాకర్, వార్డు మెంబర్ ఇన్బానాధన్ వైసిపి జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇరానీ ఖాదర్, వైసిపి నాయకులు అరుణ్, రాజేంద్ర, వేణు గోపాలపురం లోక, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

జయహో బిసి సభకు తరలిరండి: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చంద్రబాబునాయుడు పిలుపులో భాగంగా స్థానిక ఎన్టీఆర్ భవన్ లో గురువారం నిర్వహించనున్న జయహో బీసీ సభకు నియోజకవర్గ పరిధిలోని బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో బుధవారం టీడీపీ బీసీసెల్ నాయకులు సమావేశం అయ్యారు. కార్యక్రమంలో బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు రేణుకాదేవి, డా.యం.ఉమేష్ రావు, మిన్నల్ రవి, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్ పాల్గొన్నారు.

పరిరక్షకుడు నీలకంఠం: తుడా వీసి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలు బోధిస్తూనే పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పర్యావరణంపై సైన్స్ ఉపాధ్యాయుడు నీలకంఠం రచనలు చేయడం అభినందనీయమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు సూర్యదేవర హరికృష్ణ అన్నారు. బుధవారం కరకంబాడి ఉన్నత పాఠశాలలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పుష్పలత అధ్యక్షతన అభినందన సమావేశాన్ని నిర్వహించారు.

IN COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM JUDCIAL 1ST CLASS MAGISTRATE :: PUTTUR
O.S. No. 118/2023

BETWEEN
A. Neelamma ...**Plaintiff**
AND
A. Pushapamma and others. ...**Defendants**

SUMMONS TO DEFENDANTS NO. 3 AND 4

Defendant No.3:: A. Padmavathi, W/o Srinivasulu, Hindu, aged about 42 years, Housewife, Residing at D. NO. 27-147/A, Kamaraj Nagar, Nagari Town and Mandal, Chittoor District.

Defendant No.4:: A. Babu Rao, S/o Munaswamy, Hindu, aged about 38 years, Cooli, Residing at D.NO. 3-121, Nandimangalam Village, Puttur Mandal, Tirupati District.

Please take summons that, the above case was filed by the plaintiff as against you and some others for declaration and also consequential relief of permanent injunction in the above court and the same is posted on: 13.02.2024. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.

Hg. date: 13.02.2024

G. Raja Reddy, B.Com, LL.B.
P. Kumarvel, B.Com, LL.B.,
Advocates Puttur.